# లోక్‌సత్తా పార్టీ

# ప్రజలతో ముఖాముఖి

# వలంటీర్ల కరదీపిక

**కొత్త తరానికి కొత్త రాజకీయాన్ని అందించటం కోసం ఏర్పడిన లోక్‌సత్తా పార్టీని ప్రజలకు పరిచయం చేసే ఈ ముఖాముఖి కార్యక్రమంలో పాలు పంచుకునే వలంటీర్లు ఈ కరదీపికను విధిగా చదవాలి. దగ్గర వుంచుకోవాలి. ఇచ్చిన సూచనలను పాటించాలి.**

## 1 నూతన రాజకీయ సంస్కృతి

### ఎ) ప్రస్తుత రాజకీయం - హీన సంస్కృతి

- ప్రస్తుత రాజకీయం ధనరాజకీయం. వ్యాపారం రాజకీయం ఎన్నికల్లో ఓట్లు కొనడం, మద్యం పోయడం, కోట్లు ఖర్చుపెట్టడం, తిరిగి కోట్లు దండుకునే అవినీతి రాజకీయం సాగుతున్నది.
- అధికారదాహానికి, అవినీతికి వీలుగా కేంద్రీకృతపాలన సాగుతున్నది. పరిపాలన ప్రజలకు దూరమైంది.
- పాలకులు ప్రభువులవుతున్నారు-ప్రజలు యాచకులవుతున్నారు. అవినీతికి వీలుగా పారదర్శకత, జవాబుదారీతనం లేని పాలన సాగుతున్నది.
- రాజకీయం పదవి చుట్టూ తిరుగుతున్నది. ప్రజల సమస్యల్ని విస్మరిస్తున్నది.

### బి) లోక్‌సత్తా పార్టీ-నూతన రాజకీయ సంస్కృతి

- ధన రాజకీయాన్ని జన రాజకీయం చెయ్యడంఅంటే రాజకీయం వ్యాపారం కాకుండా సమాజసేవ చేసే పవిత్ర వ్యాసంగం కావాలి.

  ఓట్లు కొనడం, మద్యం పొయ్యడం, తిరిగి సంపాదించుకోవడం వంటి అవినీతి రాజకీయాన్ని వదిలించడం.
- కేంద్రీకృతపాలనకు స్వస్తి చెప్పటం, పౌరులు కేంద్రంగా పరిపాలనను వికేంద్రీకరించటం.

ప్రజల సొమ్ము ప్రజల కళ్లముందు, వారి అవసరాల కోసం ఖర్చు కావాలి. ఇంటిముందు ప్రభుత్వం, కంటిముందు పాలన సాధించటం.

ప్రతి జిల్లాకి జిల్లా ప్రభుత్వం వుండాలి. ప్రతి గ్రామానికి/మండలానికి/ పట్టణానికి స్థానిక ప్రభుత్వాలు ఏర్పడాలి.

- అన్ని ప్రభుత్వ శాఖలలో సమాచార హక్కును, సిటిజన్స్ ఛార్టర్లను అమలు చేయటం, పాలనలో పూర్తిగా జవాబుదారీతనం, పారదర్శకత ఉండాలి.
- పదవి చుట్టూ తిరిగే రాజకీయాన్ని ప్రజల చుట్టూ తిప్పటం. విద్య, ఆరోగ్యం అందరికి అందించడం. పుట్టుకతో,పేదరికంతో ఏర్పడుతున్న వివక్షతల్ని తొలగించడం.

## 2. లోక్‌సత్తా పార్టీ - కొత్త తరహా పార్టీ

ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రభువులు పాలకులు సేవకులు మాత్రమేనన్నది లోక్‌సత్తా నినాదం అయినట్లే, లోక్‌సత్తా పార్టీలో క్రియాశీల సభ్యులు విధాన రూపకర్తలుగా - నాయకులు సమన్వయకర్తలుగా వ్యవహరిస్తారు.

**ఎ) లోక్‌సత్తా పార్టీ సభ్యుల పార్టీ :** ధన రాజకీయాన్ని జనరాజకీయం చెయ్యడానికి నిబద్ధతగల క్రియాశీల సభ్యుల పార్టీగా వుంటుంది. ఈ మేరకు క్రియాశీల సభ్యులకు విధిగా రాజకీయ శిక్షణ వుంటుంది. ప్రవర్తనా నియమావళి నిర్దేశింపబడింది. క్రియాశీల సభ్యులు విధిగా పార్టీ కార్యకలాపాలలో పాలు పంచుకోవాలి. పార్టీకి తన ఆదాయంలో కొంత శాతం విరాళంగా ఇవ్వాలి. లోక్‌సత్తా పార్టీ పూర్తిగా సభ్యుల మీద ఆధారపడే పార్టీగా వుంటుంది. నిబంధనావళి ప్రకారం గ్రామ/వార్డు స్థాయి శాఖల నాయకత్వాన్ని అందరు సభ్యులూ ఎన్నుకుంటారు. మండల/పట్టణ స్థాయి, నుండి జాతీయస్థాయి వరకు సమన్వయకర్తల్ని పార్టీ క్రియాశీల సభ్యులంతా ప్రత్యక్షంగా ఎన్నుకుంటారు. సమన్వయకర్తలు పార్టీకి సారధులుగా వుంటారు.

**రీకాల్ పద్ధతి :** పార్టీ నాయకత్వ స్థానాలలో ఎంపికైన వారు సభ్యుల విశ్వాసాన్ని కోల్పోతే వారిని వెనక్కి పిలిచే పద్ధతిని నిబంధనావళిలో నిర్దిష్టంగా ఏర్పాటు చేశారు.

**బి) ప్రత్యేక ఎన్నికల అథారిటీ :** లోక్‌సత్తా పార్టీకి ప్రతి మూడేళ్ళకు సంస్థాగత ఎన్నికలు సకాలంలో సక్రమంగా నిర్వహించడానికి వీలుగా ఒక స్వయంప్రతిపత్తిగల ఎన్నికల అథారిటీని రాష్ట్రస్థాయిలో వివిధ స్థాయిలలో ఏర్పడతాయి.

పార్టీ కమిటీల నేతల ఇష్టాఇష్టాలతో నిమిత్తం లేకుండా గడువు ముగిసేలోగా ఎన్నికలు నిర్వహించే అధికారాన్ని ఈ ఎన్నికల అథారిటీ సంస్థ కలిగి వుంటుంది. మండల/పట్టణస్థాయి క్రియాశీల సభ్యుల నమోదు ఈ ఎన్నికల అథారిటీ చేపడుతుంది. సాధారణ, క్రియాశీల సభ్యుల జాబితాలను ఈ ఆధ్వర్యంలో తయారవుతాయి. ఆ జాబితాల ప్రాతిపదిక మీద పార్టీలో ఎన్నికలు జరుగుతాయి.

**రహస్యబాలట్ :** అన్ని స్థాయిలలో ఎన్నికలు రహస్యబాలట్ పద్ధతిలో జరుగుతాయి.

**సి) పార్టీలో స్వయందిద్దుబాటు ఏర్పాట్లు :** నూతన సంస్కృతికి అనుగుణంగా వ్యవహరించడానికి, అవాంఛనీయశక్తులు చొరబడకుండా చూడటానికి వీలుగా స్వయంప్రతిపత్తి గల క్రమశిక్షణ అథారిటీలు కూడా రాష్ట్రస్థాయినుండి మండల /పట్టణస్థాయి వరకు వుంటాయి. పార్టీ క్రియాశీల సభ్యుల మీద, నాయకత్వం మీద, ప్రజల నుండి, సభ్యులనుండి వచ్చే ఫిర్యాదులతోపాటు పత్రికలలో వచ్చే వార్తలను కూడా పరిగణనలోకి తీసుకుని విచారించి తగిన క్రమశిక్షణా చర్యలు తీసుకునే అధికారాన్ని ఈ క్రమశిక్షణ అథారిటీలు కలిగివుంటాయి.

**డి) అభ్యర్థుల ఎంపిక సభ్యులదే :** ప్రజాప్రతినిధులుగా పోటీ చేసే అభ్యర్థులను ఆ ప్రాంతంలోని పార్టీ క్రియాశీల సభ్యులే ఎంపిక చేస్తారు. ఉదా॥ అసెంబ్లీకి పార్టీ తరపున పోటీ చేసే అభ్యర్థిని ఆ నియోజక వర్గంలోని క్రియాశీల సభ్యులు రహస్యబాలట్ ద్వారా ఎంపిక చేస్తారు. ఇదే పద్ధతి స్థూలంగా అన్ని స్థాయిలకు వర్తిస్తుంది. అయితే మహిళలు, బలహీనవర్గాలు, మైనారిటీలకు ప్రాతినిధ్యం కల్పించడానికి వీలుగా చేసే ప్రత్యేక ఏర్పాట్ల పరిధిలో ఈ ఎంపిక జరుగుతుంది.

**ఇ) సామాన్యుల పార్టీ :** పుట్టుకతో వివక్షతకు గురయ్యే దళితులు, మహిళలు, అలాగే బలహీనవర్గాలు ఆదివాసులూ, మైనారిటీలకు పార్టీలో నిర్ణయాధికారం వుండేలా నిబంధనావళిలోనే ఏర్పాట్లు జరిగాయి. పార్టీ విధాన నిర్ణయాలు చేసే జనరల్ కౌన్సిలు, వర్కింగ్ కమిటీలలో మూడోవంతు స్థానాలను మహిళలకు, మరో మూడోవంతు స్థానాలను ఇతర బడుగు వర్గాలకు నిర్దిష్టమైన కేటాయింపు వుంది.

**ఎఫ్) యువతరం పార్టీ:** కొత్త తరానికి కొత్త రాజకీయం అన్న నినాదాన్ని ఆచరణలో పెట్టడానికి వీలుగా పార్టీ జనరల్ కౌన్సిల్ లో 50 శాతం స్థానాలు

విధిగా 40 ఏళ్ళు లోపువారికి దక్కేలా ఏర్పాటు వుంది. ఒకవేళ జనరల్ కౌన్సిలులో అలాంటి వారు తగిన సంఖ్యలో ఎన్నిక కాకపోతే ఎన్నికైనవారిలో ఎక్కువ వయస్సుగలవారు ఆహ్వానితులుగా పరిగణింపబడి ఆ స్థానాలలో యువతకు అవకాశం కల్పించాలని పార్టీ నిబంధనావళిలో నిర్దేశించబడింది.

## 3. లోక్‌సత్తా పార్టీ ఎవరి కోసం

- ➔ విద్యా, ఉపాధి అవకాశాలు అందుకోలేక నిరాశతో ఎదురు చూస్తున్న యువతరం కోసం...
- ➔ పుట్టుకతో ఎవరైతే వివక్షకు గురి అవుతూ సమాజంలో ఎదిగే అవకాశాలు శాశ్వతంగా కోల్పోతున్నారో, ఆ దళితులు, బలహీనవర్గాల కోసం...
- ➔ సమాజంలో సగభాగంగా వుంటూ, పుట్టుకకు ముందు, పుట్టిన తర్వాత కూడా సమాన హక్కులు, అవకాశాలు పొందలేక పోతున్న మహిళలు కోసం...
- ➔ రాజకీయం కుళ్ళిపోయిందన్న నిరాశతో రాజకీయాలకి దూరమైన ప్రజానీకం కోసం...

## 4. లోక్‌సత్తా పార్టీ ఎందుకోసం

- ➔ పుట్టిన ప్రతిబిడ్డకి కులంతో, డబ్బుతో/నిమిత్తం లేకుండ ఎదిగే అవకాశాన్ని కల్పించడం కోసం, ఉన్నత ప్రమాణాలు గల విద్యను అందించడం కోసం...
- ➔ అందరికీ అందుబాటులో వైద్యసేవలు అందించడం కోసం...
- ➔ యువతకు ఉపాధి నైపుణ్యాలను అందించడం కోసం...
- ➔ వ్యవసాయ అభివృద్ధి కోసం, గ్రామీణ ప్రాంతాల ఆదాయాలను పెంచడం కోసం...
- ➔ పేదలకు స్వంత ఆస్తి కల్పించటం కోసం...
- ➔ పట్టణాలు, నగరాలలో (ప్రత్యేకించి పేదలు నివసించే ప్రాంతాల్లో) మౌలిక వసతుల కల్పన కోసం ...
- ➔ ప్రజా రవాణా వ్యవస్థను మెరుగుపరచటం కోసం...
- ➔ మహిళల అభ్యున్నతి కోసం...
- ➔ అసంఘటిత కార్మికుల అభివృద్ధి కోసం...
- ➔ శాంతిభద్రతలు గల సురక్షిత సమాజం కోసం...
- ➔ ఉన్నవాడికోన్యాయం, లేనివాడికోన్యాయం అన్న దాన్ని తొలగించడం కోసం...

→ ప్రతి జిల్లాకి ఒక స్థానిక ప్రభుత్వం - రాష్ట్ర బడ్జెట్ లో జిల్లాల వారీ కేటాయింపులు

మండలాలకి, పట్టణాలకి, గ్రామాలకి అధికారాలు, నిధులు, సిబ్బందిగల స్థానిక ప్రభుత్వాలు సాధించడం కోసం...

→ లక్షలాది కుటుంబాలను నాశనం చేస్తున్న మద్యపానాన్ని కఠినంగా నియంత్రించడం కోసం...

→ అవినీతి లేని పారదర్శకమైన, జవాబుదారీతనం గల సుపరిపాలన సాధించడం కోసం...

→ ధనబలం, కండబలం ప్రమేయం లేని నిజమైన ప్రజాస్వామ్యం కోసం...

## 5. వలంటీర్లకు సూచనలు:

**ఇంటింటికీ తిరిగి ప్రజలతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించే వలంటీర్లు ~~ఈ~~ క్రింది సూచనలు విధిగా పాటించాలి.**

1. ఇద్దరు లేక ముగ్గురుతో వుండే ~~ఈ~~ బృందం పని విభజన చేసుకోవాలి.
   - ఒకరు కరపత్రాల పంపిణీకి బాధ్యత తీసుకోవాలి.
   - ఒకరు సమాచార పత్రం పూర్తిచేసే బాధ్యత తీసుకోవాలి.
   - వలంటీర్లు విధిగా పార్టీ బాడ్జీలు ధరించాలి.
   - వలంటీర్లు ఎట్టి పరిస్థితులలోనూ కీచులాడుకోకూడదు.
   - ఒకరు వివరణ ఇస్తుంటే మరొకరు పోటీపడి వివరణ ఇవ్వకూడదు.
   - మీకు నిర్దేశించిన గ్రామం/వార్డులో అన్ని కుటుంబాలని కలవడం లక్ష్యంగాపెట్టుకోవాలి. వీలు కానప్పుడు అన్ని వర్గాల ప్రజలని కలిసే విధంగా ఇళ్ళను ఎంపిక చేసుకోండి.
2. మర్యాద పూర్వకంగా, హుందాగా వ్యవహరించాలి.
   - తలుపు తట్టడం లేదా కాలింగ్‌బెల్ ఒకసారి మోగించి కొంత సమయం వేచివుండాలి.
   - తలుపు తెరిచిన వారికి నమస్కారం చెయ్యండి.
   - ముందుగా మిమ్మల్ని మీరు పరిచయం చేసుకొని లోక్‌సత్తా కరపత్రం ఇవ్వాలి.
   - సమాచార సేకరణకు మూడు నాలుగు నిముషాలు సమయం ఇమ్మని కోరండి. వీలు కాదన్నవారితో ఎట్టి పరిస్థితులలోనూ వాదులాడ కూడదు.

- వారు కూర్చోమని కోరినప్పుడే కూర్చోండి. మీరే చొరవ చేసుకుని కుర్చీలలో కూర్చునే ప్రయత్నం  చెయ్యకండి.
- కుటుంబ సభ్యులతో ఎలాంటి ఇబ్బంది కలగకుండా వ్యవహరించాలి.

3. సమాచార పత్రం పూర్తిచేసేటప్పుడు వారి అభిప్రాయాలను మాత్రమే రికార్డు చెయ్యండి.  మీ అభిప్రాయాలు రుద్దడానికి  ప్రయత్నించకండి. సమాచారం ఇవ్వడానికి నిరాకరించిన అంశాలు ఉంటే వాటిని వదిలిపెట్టండి.
4. ప్రజలు అడిగే ప్రశ్నలలో మీకు తెల్సిన అంశాలు వుంటే చెప్పండి తెలియని విషయాలు వుంటే ఆ విషయం ప్రస్తుతానికి మీకు తెలియదని చెప్పండి. ఏదో ఒకటి చెప్పాలనే ఆదుర్దాతో తప్పులు చెప్పకండి.
5. ఆ కుటుంబాలవారు మంచినీళ్ళుతప్ప ఏదైనా (టీ వగైరా) ఇస్తామంటే మర్యాద పూర్వకంగా వద్దని చెప్పండి. బలవంతం చేస్తే, తప్పనిసరి అనుకుంటే తీసుకోండి. కాని అందుకోసం వారి సమయాన్ని, మీ సమయాన్ని వృధాచెయ్యకండి.
6. మీరు వెళ్లిన ఇంట్లో వారి వస్తువులని, పూల మొక్కలని తాకకండి. లోపలికి వెళ్లేటప్పుడు, తిరిగి వచ్చేటప్పుడు తప్పక గేటును వేసిరావడం మర్చిపోకండి.


**లోక్‌సత్తా పార్టీ**

5-10-180/ఎ&ఎ1, బాండ్ లేన్స్, ఆదర్శనగర్,

హైదరాబాద్-500 001

ఫోన్: 91-40-23299227

E mail: loksattaparty@gmail.com

Url: www.loksattaparty.com